ChimataMusic.com

# పూసింది  పూసింది పున్నాగ, పూసంత  నవ్వింది  నీలాగ..

**చిత్రం: సీతారామయ్యగారి మనవరాలు (1991)**

**పాడినవారు: S.P. బాలు, చిత్ర**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: M.M. కీరవాణి**

---

**పల్లవి:**

పూసింది  పూసింది పున్నాగ, పూసంత  నవ్వింది  నీలాగ..

సందేళ  లాగేసె  సల్లంగ, దాని సన్నాయి జళ్ళోన సంపెంగ..

ముల్లోకాలే కుప్పెలై, జడ కుప్పెలై..

ముల్లోకాలే కుప్పెలై, జడ కుప్పెలై..

ఆడ .. జతులాడ!!

పూసింది  పూసింది పున్నాగ, పూసంత  నవ్వింది  నీలాగ..

సందేళ  లాగేసె  సల్లంగ, దాని సన్నాయి జళ్ళోన సంపెంగ!!

**చరణం 1:**

ఇష్టసఖి నా చిలుక నీ పలుకే బంగారంగా..

అష్టపదులే పలికే నీ నడకే వయ్యారంగా..

కలిసొచ్చేటి కాలాల కౌగిళ్ళలో కలలొచ్చాయిలే..

కలలొచ్చేటి నీ కంటి పాపాయిలే కథ చెప్పాయిలే!!

అనుకోని రాగమే, అనురాగ దీపమై..

వలపన్న గానమే ,ఒక వాయు లీనమై..

పాడె.. మది పాడె!!

పూసింది పూసింది పున్నాగ, పూసంత నవ్వింది నీలాగ..

సందేళ లాగేసె సల్లంగ, దాని సన్నాయి జళ్ళోన సంపెంగ!!

## చరణం 2:

పట్టుకుంది నా పదమే నీ పదమే పారాణిగా..

కట్టుకుంది నా కవితే నీ కళలే కళ్యాణిగా..

అరవిచ్చేటి ఆభేరి రాగాలకే స్వరమిచ్చావులే..

ఇరుతీరాల గోదారి గంగమ్మకే అలలిచ్చావులే!!

అల ఎంకి పాటలే, ఇల పూల తోటలై..

పసి మొగ్గరేకులే, పరువాల చూపులై..

పూసె.. విరబూసె!!

పూసింది పూసింది పున్నాగ, పూసంత నవ్వింది నీలాగ..

సందేళ లాగేసె సల్లంగ, దాని సన్నాయి జళ్ళోన సంపెంగ..

ముల్లోకాలే కుప్పెలై, జడ కుప్పెలై..

ముల్లోకాలే కుప్పెలై, జడ కుప్పెలై..

ఆడ .. జతులాడ!!

పూసింది పూసింది పున్నాగ, పూసంత నవ్వింది నీలాగ..

సందేళ లాగేసె సల్లంగ, దాని సన్నాయి జళ్ళోన సంపెంగ!!